వేకువ గర్భం వెలుతురిని ప్రసవిస్తుంది. ఒక తల్లి అండం బ్రహ్మాండమై శిశువుగా జన్మిస్తుంది. ఒక ప్రాణి క్రమ చేతనత్వాన్ని సంతరించుకుని జన్మించేది ఒక్కసారే. కాని ఆ తరువాత ఈ బ్రతుకు పోరాటంలో, ఆశల ఆరాటంలో ఎన్నిసార్లు మానసికంగా మరణాన్ని అనుభవించాలి.

పిడికెడు బూడిదై చివరికి మట్టిలో కలిసిపోయే ఈ జీవితంలో ఇంతటి పోరాటం దేనికి?

**కథ**

ఆలోచిస్తుంటే నేను వైరాగ్యంలో పడుతున్నానేమో అన్న అనుమానం కలుగుతోంది. వేదాంతం మనిషిని స్వచ్ఛంగా చేయడం అన్నది ఎంతవరకు నిజమో కానీ, మనిషిని బాహ్య ప్రపంచం నుంచి వేరు చేస్తుందనడం మాత్రం నిజం.

రోజు రోజుకీ నాలో జీవితం మీద విరక్తి ఏర్పడుతోంది. ఎవరికోసం బ్రతకాలి? ఎందుకోసం జీవించాలి? జీవన మహాప్రయాణాన్ని ఎవరి తోడు లేకుండా ఒంటరిగా ఎలా కొనసాగించాలి.

భారంగా కళ్ళు మూసుకున్నాను.

అపుడే చీకటి పరుచుకుంటుంది.

ఆకాశం నక్షత్రాల నగలను అలంకరించుకుని నెలరాజు రాకకోసం ఎదురు చూస్తోంది.

చంద్రుడిని చూస్తే చాలు. చంద్రబింబం లాంటి అమూల్య గుర్తుకు వస్తుంది. గుర్తుకు వచ్చినపుడల్లా మనసులో వేదన.

ప్రేమ, అనురాగం, ఆప్యాయత, అనుబంధం ఏర్పడటానికి ఏళ్ళ తరబడి పరిచయం అక్కరలేదు. కల్లా కపటం లేని కాస్త సంభాషణ చాలు.

ఆ సంభాషణే నన్ను అమూల్యకి దగ్గర చేసింది.

అమూల్య!

యవ్వనపు ప్రారంభ దినాలలో నేను మనసు పడిన అమూల్య...


చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి, ఒక అనాథగా, ఏ ప్రేమను నోచుకోకుండా అందరిళ్ళల్లో వారాలు చేసుకుంటూ, చదువుకున్న నాకు ఒక ఆత్మీయురాలిలా అనిపించింది అమూల్య.

ఒకానొక శుక్రవారం రోజు లైబ్రరీలో చూసాను ఆమెని.

నేను కూర్చున్న కుర్చీ పక్క నుండి వెళుతుంటే, నా కుర్చీ మేకుకు ఆమె చీర కొంగు చిక్కుకుంది.

నేను పైట పట్టుకు లాగాననుకుందో ఏమో, విసురుగా వెనక్కి తిరిగింది. మేకుకు తట్టుకున్న చీరను చూడగానే ఆమె కోపం పోయి, మొహమంతా నవ్వు పరుచుకుంది.

''సారీ'' అంటూ చిక్కుకున్న చీరకొంగును తీసుకుని వెళ్ళిపోయింది.



చిన్నగా నవ్వుకున్నాను.

ఆ చిన్న సంఘటన నా జీవిత గమనాన్నే పూర్తిగా మార్చేసింది. ఇప్పటికీ తడి ఆరని ఆ జ్ఞాపకం నన్ను వెంటాడుతూనే వుంది.

> **శేఖర్ వైపు సూటిగా చూశాను. అతను చేతులు కట్టుకుని వినయంగా నిలుచున్నాడు. 'డిస్మిస్ ఆర్డర్స్' క్యాన్సిల్ చేయమని ప్రాధేయపడటానికి వచ్చాడు అతను. నాకు తెలుసు. అతని వ్యసనాలకి డబ్బు ముఖ్యం. ఆ డబ్బు అతనికి ఉద్యోగం చేస్తేనేగాని రాదు. మరి.. ఆ ఉద్యోగం కోసం.. ఏమయినా చేస్తాడు!**

ఇప్పుడు నాకు ముప్పయి తొమ్మిదేళ్ళు. జిల్లా కలెక్టర్ని. అన్ని హంగులతో విలసిల్లుతున్న జీవితం. అయినా గతం మరిచిపోలేను!

తొలకరి చినుకుల జల్లులో తడిసి అవని ఎలా పులకిస్తుందో, అమూల్య స్నేహపు జల్లులో నా మనసు కూడా తడిసి ముద్దయిపోయింది. క్రమక్రమంగా ఆ స్నేహం కాస్తా ప్రేమగా మారింది.

ప్రేమ...

అది ఏ లాజిక్కూ అందకుండా గుండె గదుల్లో నిక్షిప్తమై ఉండే అద్భుతమైన భావన.

పదిమందితో కలిసే అవకాశం వుండీ, అందులో ఒక్కరే నచ్చితే అది ప్రేమ.

అలాంటి స్వచ్ఛమైన ప్రేమే నాకు అమూల్య మీద కలిగింది.

మండుటెండలో నీటి చుక్క కోసం పరితపిస్తున్న మనిషికి సెలయేటి గల గలలు వినిపించినంత హాయి అనిపిస్తుంది ఆమెతో సహచర్యం.

అన్నేళ్ళు పొందిన దుఃఖ భారాన్ని ఒక్కక్షణం ఆమె ఒడిలో తల దూర్చి మరిచిపోయేవాణ్ణి! ఆమె ఒడిలో ఎంతటి అనిర్వచనీయమైన అనుభూతి, ఎంతటి ఓదార్పు...

ఎన్ని అసుర సంధ్య వేళలు ఒకరి కళ్ళలోకి ఒకరు చూసుకుంటూ గడిపివేయలేదు. ఎన్ని సాయంకాలాలు గోదారి తీరాన అలలను చూస్తూ కాలం వెళ్ళబుచ్చలేదు.

మరి ఏవి ఆ రోజులు. ఏవి ఆ అనుభూతులు. ఎక్కడ నేను కలలు కన్న జీవితం?

''సార్ '' పరిచితమైన పిలుపు.

కళ్ళు తెరిచి చూశాను. మా ఆఫీస్‌లో క్లర్క్ శేఖర్ ఎదురుగా నిలుచుని వున్నాడు.

నాకు తెలుసు. అతను సకల దుర్గుణాభిరాముడని. అతనికి లేని అలవాటు లేదని. లంచం తీసుకున్నాడనే నెపంతో నేనే డిస్మిస్ చేయించాను.

అతనిని డిస్మిస్ చేయించడానికి కారణం లంచం తీసుకున్న కారణమేనా? లేక అతని మీద నాకు అంతర్లీనంగా వున్న జలసీనా?

అతను ఏవిధంగా చూసినా నాకన్నా చాలా తక్కువ స్థాయిలోనే ఉన్నాడు.

ఒక మామూలు క్లర్క్‌మీద కలెక్టర్‌నైన నాకు జలసీ వుండటమేంటని మీకూ అనిపించవచ్చు.

అందుకు ఒకటే కారణం. అతను అమూల్యకి భర్త కావటం. ఎస్.. ఇతనే.. ఇతనే అమూల్యను నాకు దూరం చేసింది. నేను జీవిత కాలపు దుఃఖ భారానికి గురి కావడానికి కారణం ఇతనే.

నా కళ్ళలో అతని మీద చెప్పలేనంత అసూయ.

ప్రేమ నుండి పొందిన ఆనందంకంటే, దాని నుండి పొందిన దుఃఖమే వెయ్యి రెట్లు ఎక్కువ అనడానికి నా జీవితమే సాక్ష్యం. ఎవరి మీదో తెలియని కసి నాలో.

ప్రేమంటే ఒక దుఃఖం

ప్రేమంటే ఒక వేదన

ప్రేమంటే ఒక విషాదం

ప్రేమంటే ఒక ఛిద్రమైన హృదయం

జీవిత గమనంలో ముందుకు ప్రయాణించి వెనక్కి తిరిగి చూసుకుంటే ఏముంది అంతా శూన్యం. నాకంటూ ఎవరూ లేని వ్యర్థ జీవితం! ముందుకు ప్రయాణించాలన్నా ఎదురుగా అంతులేని మానసిక

అగాధం!

ఎన్ని కలలు కన్నాను. బ్ర కు తీగకు ఎన్ని ఆశల్ని అల్లుకున్నాను.

ఎక్కడో మనసు మూరు ము ంలో ముళ్ళులా గుచ్చుకుంటున్న అపజయం. ఇంకా మూల్య నామాన్నే జపిస్తున్న నా హృదయం.

నా ఎదురుగా అలాగే నిల ని వున్నాడు శేఖర్.

ఆనాడు...నేను నిరుద్యోగి ున కారణంగా నన్ను కాదని కేవలం రెండువేలు సం ాదించే ఉద్యోగం కారణంగా అమూల్య అతనికి ంతమయింది.

ఆ కసితోనే పట్టుదలగా చ వి ఐ.ఏ.ఎస్. పాస్ అయ్యాను. ఇపుడు నేను ఒక జిల్లాకు అధికారిని. శేఖర్ కేవలం ముందు చేతులు కట్టుకుని నిలుచునే మామూలు గుమాస్తా. ఇపుడు నన్ను చేసు వడానికి ఏ అమ్మాయి అయినా ఆనందం ముందుకు వస్తుంది. కానీ, అమూల్య వుండవలసిన స్థానంలో మరొకరిని ఊహిం సుకోవడం కూడా చాతకాని బలహీనమైన నసు నాది.

అందుకే పెళ్ళి చేసుకోవద్దనుకున్నాను.

కాని, ఎక్కడో అమూల్యమీద రెపరెపలాడుతున్న ఆశ. ఒక్కరోజు...కేవలం ఒక్కసారి..అమూల్యను పొంద లిగితే..నా ఆలోచన అక్కడే ఆ ోయింది.

శేఖర్ వైపు సూటిగా చూ ను. అతను చేతులు కట్టుకుని వినయంగా నిలుచు ్డు. 'డిస్మిస్ ఆర్డర్స్' క్యాన్సిల్ చేయమని ప్రాధేయ పడటానికి వచ్చాడు అతను.

నాకు తెలుసు. అతని వ్యస ాలకి డబ్బు ముఖ్యం. ఆ డబ్బు అతనికి ఉద్యోగం చేస్తే గాని రాదు. మరి..ఆ ఉద్యోగం కోసం..ఏమయినా చే డు!

''సరే! నేను నీ డిస్మిస్ ఆర్డ ్ క్యాన్సిల్ చేస్తాను. కాని, దానికి ప్రతిఫలంగా నీ భా ను ఒక్క రాత్రికి నా దగ్గరకు పంపిస్తావా'' సూటిగా డిగేశాను.

ఒక్కసారిగా అతని వె హంలో రంగులు మారాయి. ఓ క్షణం తేరిపార ్ను చూసి ఏ సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయా ు.

నాకు తెలుసు. అతను ందుకు అంగీకరిస్తాడని. అతను అలాంటివాడు కా ట్టే, నేను ఆ ప్రస్తావన తెచ్చాను.

★★★

ఆకాశంలో ఒకే ఒక పక్షి ఒం రిగా ఎగురుకుంటూ ఎటో వెళుతోంది. నేను దాని వై చూస్తున్నాను.

ఆ పక్షికి నాకు తేడా ఏము ి. కాకపోతే అది ఆకాశంలో వుంది. నేను నేలపై వున్నా ు.

అంతరంగపు ఆలోచనల్లో కాలం వెనక్కి పరిగెడుతోంది. హృదయసముద్రంలో అసంతృప్తి కెరటాలు ఎగిసిపడుతున్నాయి.

అమూల్య తలపులతో అలా ఎంతసేపు గడిపానో నాకే తెలీదు.

ఇంతలోనే కాలింగ్ బెల్ మ్రోగింది.

ఆలోచనల నుండి తేరుకుని లేచివెళ్ళి తలుపు తీశాను.

అంతే! నాలో ఒక నిశ్శబ్ద విస్ఫోటనం.



నా కళ్ళలో విచ్చుకున్న శ్రావణ మేఘం.

అమూల్య!

అమూల్య!

అమూల్య!

పెరుమాండ్ల శ్రీదేవి జ్ఞానేశ్వర్

ఏ నామాన్నయితే, నా హృదయం ఇంతకాలం జపిస్తుందో, ఎవరి రూపాన్నయితే, ఇన్నాళ్ళు నా కనుపాపల్లో దాచుకున్నానో ఆమె...అమూల్య..నా ఎదురుగా...నాకు అతి చేరువగా..

నా నరం నరంలోకి పాకిన పులకింత. ఏమయిపోతున్నాను నేను.

నాకోసం వచ్చావా? కాలం తప్పిన జీవన అగాధం ఆవలి అంచున మౌనంగా మంత్రించిన

బొమ్మలా..ఒంటరిగా వున్నానని తెలిసి వచ్చావా..యుగాల తరువాత కలిసిన కలయికలా ఎంతటి ఉద్వేగం, ఎంతటి అనుభూతి, ఎంతటి ఆనందం...

అప్రయత్నంగా కళ్ళలో చిప్పిలిన కన్నీళ్ళు.

అలా ఎదురెదురుగా, ఎంతసేపు నిలుచున్నామో మాకే తెలీదు.

ముందుగా నేను తేరుకుని ప్రక్కకు జరిగాను. ఆమె లోపలికి వచ్చిరిది. చుట్టూ పరికించి చూసింది.

నాకు చాలా గర్వంగా వుంది. ఇంత పెద్ద బంగళాని, ఖరీదైన ఈ ఫర్నీచర్‌ని చూసి ఎలా ఫీల్ అవుతుందో తను. బహుశా నన్ను దూరం చేసుకున్నందుకు బాధపడుతుంది! నేనొక నిరుద్యోగినయిన కారణంగానే కదా నాకు దూరమయింది..ఆరోజు.

''నన్ను ఒక్క రాత్రికి కోరుకున్నారట'' అంది అమూల్య.

నా చెంప ఛెళ్ళుమన్నట్టయింది.

అపుడు పరీక్షగా చూశాను ఆమెని. ఆ కళ్ళు ఏ భావం లేకుండా అభావంగా వున్నాయి. చెదలుపట్టిన జీవితానికి సాక్ష్యంగా చిక్కిశల్యమైన శరీరం. కళ్ళచుట్టూ నల్లని వలయాలు.

ఏవీ ఆనాటి కళ్ళలోని మెరుపులు. ఏవీ? ఆనాటి విరిసిన నువ్వులు. ఏదీ? గోదావరి అలలతో సమానంగా ఎగిసిపడే అల్లరితనం. ఏదీ? చిరునవ్వుల్లో దాచుకున్న చిలిపితనం.

అన్నీ పోగొట్టుకున్న జీవచ్ఛవంలా ఆమెలో ఎందుకా నిర్లిప్తత. ఆ కళ్ళల్లో ఎందుకంతటి నిరాసక్తత.

అమూల్యను అలా చూస్తుంటే నా గుండె పగిలిపోయింది!

ఒక్కసారిగా వెక్కి వెక్కి ఏడవసాగింది అమూల్య. నేను ఉలిక్కిపడ్డాను. రెండు చేతులతో మొహం దాచుకుని విలపిస్తోంది. రాళ్ళను సైతం కలిగించేలా వుందామె దుఃఖం. నాకేం చేయాలో పాలు పోలేదు. ఆప్యాయంగా ఆమె తల మీద చెయ్యి వెయ్యాలనుకున్నాను.

కాసేపు తరువాత-

''నువ్వు నన్ను ఇలా పిలిపించడానికి కారణం నా మీద పగ తీర్చుకోవడానికని నాకు తెలుసు. కాని..

నేను నిన్ను నిజంగానే ప్రేమించాను మధూ..ఉద్యోగం రాకుండా పెళ్ళి చేసుకోవడం కుదరదని నువ్వు ఖచ్చితంగా చెప్పావు. నీకోసం ఎన్నాళ్ళయినా ఎదురు చూడాలనుకున్నాను. కాని, నా తరువాత ఎదిగిన ఇద్దరు చెల్లెళ్ళు నా ప్రేమకు బంధాలు అయ్యారు. అప్పటికే పాతికేళ్ళు నిండాయి. ఇంకా నేను అలాగే వుంటే అమ్మ ఉరిపోసుకు చస్తానని బెదిరించింది. అంతేకాదు ఆ ప్రయత్నం కూడా చేసింది. ఆఖరికి పరిస్థితులకు తలవంచక తప్పలేదు..'' ఓ క్షణం ఆగింది అమూల్య.

నేను ఆమెనే చూస్తున్నాను. నాలో నాకే తర్జనభర్జన! ఒక మనిషి మరొక మనిషిని ప్రేమిస్తే, ఇన్ని సమస్యలు ఎదుర్కోవాలా? ఇంత వేదనను భరించాలా? కూతురి ప్రేమని అంగీకరించడానికి ఏ అహం అడ్డువస్తుందో ఈ తల్లిదండ్రులకి! అసలు ఈ ప్రేమలు..పెళ్ళి వరకూ రాకుండా వుండటానికి కారణాలు ఏమిటి..ఎక్కడ వుంది లోపం. అవగాహన లేనా? ఇంకా కులమతాలు, చిన్నా పెద్ద తారతమ్యాలు చూసే మన మూర్ఖత్వం లోనా-నా ఆలోచనలు అలా సాగుతున్నాయి.

మళ్ళీ చెప్పడం మొదలుపెట్టింది అమూల్య-

''మధూ నిన్ను పోగొట్టుకున్నప్పుడే నా జీవితంలో అన్ని ఆనందాల్నీ పోగొట్టుకున్నాను. మనసా, వాచా, కర్మణా నీకు సొంతమవాలనుకున్న నన్ను మరొకరు అనుభవిస్తుంటే జీవమున్న శవాన్నే అయ్యాను.

నా భర్త దుర్మార్గుడే కాదనను! కాని కట్టుకున్న భార్యను మరో మగాడి వద్దకు పంపే స్థితికి దిగజారిన మనిషని ఇపుడే తెలుసుకున్నాను! నేను ఈ రాత్రికి నీ దగ్గరకు రాకుంటే నా బిడ్డను చంపేస్తానని, నా బిడ్డమెడ మీద కత్తి పెట్టి మరీ బెదిరించాడు..''

ఆ మాటలతో ఒక్కసారిగా నా ఒళ్ళు జలదరించింది. శేఖర్ ఇంత దుర్మార్గుడా? కన్నబిడ్డను చంపుతానని బెదిరించిన కసాయివాడా. మనుషులలో ఇటువంటి వాళ్ళు కూడా వుంటారా. అందుకేనా ఆమెలో అంతటి నిర్లిప్తత. నేను ఆలోచించసాగాను.

నిజమే నేను ఒకప్పుడు ఆమెను ప్రేమించాను. ఆమెతో జీవితాన్ని పంచుకోవాలనుకున్నది కూడా వాస్తవమే. కాని, శాశ్వతంగా చేజారిపోయిన స్వప్నాన్ని క్షణకాలం కోసం పొందాలనుకోవడం ఎంత వరకు న్యాయం?

ఒక మనిషి బలహీనతను సొమ్ము చేసుకోవాలనేంత నీచమైన ఆలోచన నాకు ఎలా వచ్చిందో..?

అసలు ఎందుకు పిలిపించాను అమూల్యని..ఇప్పటి నా సంపద చూసి ఆమె అసూయపడితే..ఆనందించాలనా! శేఖర్‌ని కాకుండా నన్ను చేసుకుని వుండివుంటే రాణిలా సుఖపడేదానివి అని చెప్పడానికా? ఎందుకు? ఆమెను ఒక్కసారి సొంతం చేసుకోవాలన్న తపనా..? తృష్ణ? కామవాంఛ?

నిజంగా ఆమెను అనుభవించాలనే కోరిక వుందా నాలో.

అంటే...అంటే..అమూల్యపై నాకు వున్నది ప్రేమ కాదా..? ఇన్నాళ్ళు ఆమెపై నాలో దాగి వున్నది కేవలం కామవాంఛా? ఒకవేళ అదే నిజమయితే దశాబ్దం క్రితం ఎన్నో ఏకాంత సమయాలు ఆమెతో గడిపాను. కాని, ఏనాడూ ఆమెను శారీరకంగా నేను కోరుకోలేదే!

మెదడు చిట్లిపోతోంది నాకు ఈ ఆలోచనలతో. అమూల్య వైపు చూశాను. నాకు జాలి వేసింది!

ఇలా పిలిపించి ఆమెను కించపరిచానా, లేక ఇన్నాళ్ళూ పవిత్రమయినది అనుకున్న నా ప్రేమను అపవిత్రం చేశానా?

జీవితంలో కొన్ని కొన్ని సంఘటనలు మన ప్రమేయం లేకుండానే పరిస్థితులకు అనుగుణంగా జరిగిపోతుంటాయి. అదే..విధి!

ఈ విషయం నేను ముందే గ్రహిస్తే..ఇన్నాళ్ళుగా ఇంత వేదనను అనుభవించేవాడిని కాను. ఇలా అమూల్యను పిలిపించి ఆమెని అవమానించేవాడిని కాదు..నా కళ్ళలో నీళ్ళు జలజలా కారాయి.

ఇన్నేళ్ళుగావున్న భారమంతా దిగిపోయి మనసు తేలిక పడింది..లేచి వెళ్ళి తలుపు తెరిచాను.

అమూల్య తలెత్తి నన్ను ఆశ్చర్యంగా చూసింది.

నువ్వు నన్ను వదులుకోవడంలో..నేను నిన్ను పోగొట్టుకోవడంలో ఇద్దరం విషాదాన్నే అనుభవించాం. తుపాన్ దెబ్బతిన్న నావల్లాంటి జీవితాలు మనవి! నీ జీవితానికి గమ్యం ఏమిటో గాని..నా జీవితానికి ఇది తొలి మజిలీ!

ఆమె కళ్ళు పెద్దవి చేసి నన్ను అలాగే చూస్తోంది..

ఈ రోజునుండీ ఈ తలుపులు ఇలాగే తెరిచివుంటాయి. నా భార్యగా నువ్వు వుండాల్సిన స్థానంలో నేను మరొకరిని ఊహించుకోలేను. ఈ ఆచారాలు, కట్టుబాట్లు, బంధాలు అన్నీ ధిక్కరించి నా భార్యగా, నా మనిషిగా నీవు నాకు సొంతం కావాలనుకుంటే నిన్ను స్వీకరించడానికి ఎప్పటికీ సిద్ధంగా ఉంటాను. నేను కోరుకున్నది. నీ ప్రేమని! మరొకరి భార్యను కాదు''

అమూల్య ఏడుస్తూ అలాగే నిలబడింది.

వెళ్ళమన్నట్టుగా..తలుపుదగ్గర నిలబడ్డాను..

ఆమె భారంగా నడుస్తూ వెళ్ళిపోయింది. ఆమె..వీధి మలుపు తిరిగే వరకూ ఆమెను చూస్తూనే వున్నాను...ఆమె వెళ్ళాకే..తలుపులు మూయ్యాలనుకున్నాను..కానీ..ఆమె తిరిగి వస్తుందేమో?

అందుకే తలుపులు తీసే వుంచాను! ఆమె ఏ క్షణాన్నయినా రావచ్చు. ఇది నిజమా? నా ఆశా? ఇప్పుడు..నాది పవిత్రమయిన..నిస్వార్థమయిన ప్రేమని నాకు తెలుసు. ఏదో ఒక రోజు ఆమె వస్తుంది.

ఆ నమ్మకం నా ప్రేమ మీద నాకు ఉంది.

☆

